# 1. మోడరన్ స్టూడెంటు

(ఈ కింద గనుబఱచిన పబ్లిక్ పరీక్షకు వెళ్లు ఒక S.S.L.C విద్యార్థి తలంపు గుంపులు. వీనినుండి నేటి విద్యార్థు లభ్యసించు విద్యావిధానము విశదము కాగలదని నమ్ముచున్నాను:)

మోహన్ :– (స్వగతము) వెధవ ఎగ్జామినేషన్స్, అప్పుడే వస్తున్నాయి. ఫ్యాషన్‌ను ప్రాక్టీసు చెయ్యడం తెలికేగాని ఈ ఎగ్జామినేషన్ ఓషన్‌ను ట్యూషన్ ఉన్నా యీదటం కష్టమే? ఎంత చదివినా ప్రమోషన్ కనబడదు – పైపెచ్చు డిప్రమోషన్ కూడాను! జనరేషన్ ఎక్కువయిన కొద్దీ పాప్యులేషన్ ఎక్కువయినట్లు, పోర్షన్స్ ఎక్కువయినకొద్దీ స్టూడెంటుకు బాదరేషన్ ఎక్కువవుతుంది. ఇమిటేషన్ అంటే తెలుసు కాని చదువులో అది కనబడదు. మాడరేషన్ అయిన బోర్డు రిగ్యులేషన్‌లోకూడా, కోర్సు ఏమీ ఒమిషన్ లేక పోవటంవల్ల అదెంత మాత్రము జస్టిఫికేషన్ గాలేదు.

ఓవర్ లోడ్ అయితే కాలేజికి ఎడ్మిషన్ లేనట్టు, నా తలలో ఏ ఐడియాకు ఎకామిడేషన్ లేదు. నా కసలు ఎగ్జామినేషన్ అంటే ఐడియా ఫార్మేషన్ లేనేలేదు. ఇదంతా ఎవరన్నా చెప్తే కల్టివేషన్ చేసే కాపుననుకుంటారు. లెక్కల్లో నా కసలు, ఎడిషన్, సబ్‌ట్రాక్షన్, మల్‌టిప్లికేషన్, డివిజన్, వేరియేషన్ గాని, ఒక్క క్యాలిక్యులేషన్ గాని, యీ కుషన్ క్వే వెరిఫికేషన్ గాని తెలియదు. మొన్న మా ఫాదర్‌తో జరిగిన కాన్వర్‌సేషన్‌లో ఇదంతా మెన్‌షన్ చేస్తే ఆయన నవ్వాడు. కొంచెం ఫేషన్‌గావుండీ సినిమా యాక్షన్ చూపించి తప్పుకున్నాను.

ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్‌కు ప్రపోర్షన్‌గా ఉద్యోగా ల్లేవాయెను. అబ్జర్వేషన్ అమితంగావున్నట్టు ఎడ్మిరేషన్ చూపిస్తే ఫ్రిక్షన్ ఫ్రేగావుంటుందని, ఎంత ప్రిటెన్‌షన్ చూపి ఒబీడియన్స్ ఏడ్సినా ఆక్యుపేషన్ అసలే లేదాయె! అయినా ఈ డిప్రషన్ కాలంలో ఎఫెక్షన్ చూపే వాడెవడు? అసలు ఇప్పటి క్రియేషన్‌కు సివిలిజేషన్ ఎక్కువ వటంవల్ల రికమండేషన్ ఉంటేనే గాని వర్క్ అవదు. రిఫార్మేషన్ ఎక్కువవు తోందిగాని, రివల్యూషన్ తగ్గుతూంది. సీజన్ తరువాత సీజన్ మారినట్టు, ఈ నేషన్‌లో రోజూ ఫ్యాషన్ మారుతోంది.

డైమెన్షన్సులో బాడీ పెఱగటమేగాని, ఇంటెలిజన్సులో హెడ్ పెఱగటం లేదు. ఎక్కువ, చదివితే డైజషన్ తగ్గి, ఇన్‌డైజషన్ హెచ్చుతుంది. చదువుచూస్తే నాన్ కో ఆపరేషన్ అవుతున్నట్టువుంది. జంక్షన్ స్టేషన్‌లో ట్రాఫిక్ ఎక్కువగా వున్నట్టు, నా తలలో వున్న మెడిటేషన్‌కు తీరికలేదు. ఎసోసియేషన్‌కు ఎక్కువ అటెన్షన్ ఇచ్చేప్పటికి ఈ ఎడ్యుకేషన్ సెక్షన్‌లో సాల్వేషన్ కనబడ్డంలేదు. రిక్రియేషన్ క్లబ్బుల్లో లిగేషన్ సిగరెట్లు కాల్చి కాన్‌స్టిట్యూషన్ చెడకొట్టుకొని, కన్‌సంప్షన్ తెచ్చుకోవటం తెలికేగాని, చదువుమీద మైండుకు ఫిక్సేషన్ ఇప్పించటం కష్టం. లోకంలో అనేక ఇన్‌వెన్షన్‌లు జరుగుతున్నాయిగాని, చదువు తేలిగ్గావుండే సజషన్ ఎవ్వడూ ఇవ్వడాయెను!

ఫౌండేషన్ లేని బిల్డింగు, ఇంట్రడక్షన్ లేని బుక్కు, కమీషన్‌రాని ఏజంటు, ఆర్గనైజేషన్ లేని ఇన్‌స్టిట్యూషన్, ఫిక్షన్ లేని కథ, ఇన్స్పిరేషన్ లేని లెక్చరు, కార్నేషన్ లేని కింగు, అబ్జర్వేషన్ లేని డిస్క్రిప్షన్ మాదిరి, నా ఎడ్యుకేషన్ కూడా కేస్టరాయిల్ అయిపోయిన దీపంలాగ ఇప్పుడు ఆరేట్టుంది. డిక్టేషన్‌లో కండిషన్ అనేమాట తప్పువ్రాస్తే నువ్వెందుకూ పనికిరావని మాస్టారనేప్పటికి, నామినేషన్ పోయిన ఎలక్షన్ కాండిడేటులాగయింది నా ముఖం!

గరల్, ఎట్రాక్షన్ చూసి, వాళ్ళ సెక్షన్‌లో వుంటానని అప్లికేషన్ పెడితే, హెడ్‌మాస్టరు, మా రిలేషన్ కాబట్టి సాంక్షన్ చేశాడు. ఏదో రిక్రియేషన్‌గా వుందిగాని, నా నాలెడ్జి ఫ్రాక్షన్‌కు దిగింది. ఎన్నిసార్లు ఇంపోజిషన్ వ్రాసినా కాంపోజిషన్‌కు సెంటెన్సు, కన్‌స్ట్రక్షన్ తెలియక 'క్రిష్టమస్ కన్‌సెషన్' అన్నట్టు, నా నాలెడ్జిలోకూడా రిడక్షన్ మొదలెట్టింది. ఉతుకుపడ్డ రేషన్ సిల్కులాగా నాబట్టిఫికేషన్ అంతానా నుండి పార్టిషన్ పొందింది. చదివిందానికి ప్రిజర్వేషన్ తెలియక హెడ్‌లో ఆల్టరేషన్ అధికమయింది. ఏవో నాలుగు కొటేషనులు బట్టీబట్టి కోర్సుకు రివిజన్ ఇస్తే ఉన్న మతికూడా పోయింది. వెంటిలేషన్ బాగావున్న రూములో చదవమని మా టీచరిచ్చిన సజషన్‌తో టెన్షన్‌గా చదవటం ఆరంభిస్తే నిద్రవచ్చింది. మొన్న మా ఫాదర్ దేనికో ఎక్స్‌ప్లనేషన్ అడుగుతే చెప్పలేక పొయ్యాను. అప్పుడాయన వెధవ డివిజన్‌లో పడ్డందుకు - నా ఇంటెన్షన్ అంతా వేరేవిధంగా వున్నదని తలచి, ఇన్ఫర్మేషన్ అంతా గ్రహించినట్లు - కేకవేశాడు!

ఈ తప్పు తాననే కన్‌సిడరేషన్ సపోజిషన్‌తో ఆరంభించి, రిఫ్లెక్షన్ పొంది, డిటర్మినేషన్‌కు సిద్ధంగా వుంది. అసలు నాకీ ఎగ్జామినేషన్‌కు వెళ్లటం, ఇన్విటేషన్‌లేని, ఫంక్షన్‌కు వెళ్తున్నట్టుంది. ఇప్పటి నా పొజిషన్ చూచుకుంటే, యింట్లొక మోషన్ అయ్యేట్టుంది!!

(నిష్క్రమణం)

*- చిత్రగుప్త, సెప్టెంబర్, 1938*

*ఈ కథ ధనికొండ మొట్టమొదటి రచన*